
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 18-01-2026 సంపుటి : 1 సంచిక : 126 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు



**దర్శి : ప్రజలకి చేరువ**

రైతాంగానికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ. గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శనివారం దర్శి నియోజకవర్గంలోని దర్శి, ఉల్లగల్లు , పసుపుగల్లులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్వామితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బి.ఎన్.విజయ్ కుమార్, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, ప్రముఖ వైద్యురాలు గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షణ్ బాబు కూడా వీటిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ దర్శి పట్టణంలో రూ. 4.2 కోట్లతో డివిజన్ విద్యుత్ కార్యాలయానికి శంకుస్థాపన చేశామని, దీనిని 6 నెలల్లో పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉల్లగల్లు లో 4.19 కోట్లు తో 33/11 కెవి సబ్ స్టేషన్ కి కూడా శంకుస్థాపన చేశామని, ఇది కూడా 6 నెలల్లో పూర్తి చెయ్యాలని అధికారులకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఉల్లగల్లులో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అందరితో కలిసి ప్రారంభించడం ఎంతో ఆనందగా ఉందన్నారు. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి కొనియాడారు .ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకి ఉపయోగపడే ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, అందులో 2 రూపాయలకే కిలో బియ్యం , గురుకుల పాఠశాలలు, మహిళలకి ఆస్థిలో సగం హక్కు కల్పించడం , పక్కా ఇల్లు వాటివి ఉన్నాయన్నారు. అదే మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కష్టపడుతున్నారని ఆయన చెప్పారు.కృష్ణా - గోదావరి అనుసంధానం చేసి గోదావరి నీళ్లను కృష్ణ కి తీసుకువచ్చిన ఒక గొప్ప ముఖ్యమంత్రి దొరకడం మన అదృష్టమన్నారు. గత ప్రభుత్వంలో పోలవరం 71 శాతం పూర్తి చేసామని, మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక 84 శాతం పూర్తి చేశామన్నారు.రాబోయే రోజుల్లో రాజధానిని కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రజలు కోరుకున్నట్లుగానే దర్శిని అద్దంకి రెవిన్యూ డివిజన్ లో కలపడం జరిగిందన్నారు. అదేవిధంగా దర్శి నియోజకవర్గాన్ని కూడా ప్రకాశం జిల్లాలో ఉంచామన్నారు. ముఖ్యమంత్రి , ఐటీ శాఖ మంత్రి లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకున్నారని , నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు వస్తాయన్నారు. అనంతరం మంత్రి వీరాంజనేయస్వామి మాట్లాడుతూ దొనకొండలో దీణూ ప్రాజెక్టు ఏర్పాటు చేసేలా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, దొనకొండని పారిశ్రామికంగా అబివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంత అబివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. 2014-2019 కాలంలో దర్శికి డ్రైవింగ్ స్కూల్ మంజూరు చేస్తే గత ప్రభుత్వం దాన్ని నిలిపివేసిందని, మళ్లీ ఇప్పుడు దాన్ని కూడా పునఃప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని, దాని పనులు త్వరలో ప్రారంభం అవుతాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.200 కోట్లతో సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాల ఆధునీకరణకు నిధులు ఇచ్చిందన్నారు. రూ.100 కోట్లతో కొత్త భవనాలను నిర్మించామన్నారు. బీసీ, ఎస్.టి , మైనారిటీ హాస్టల్స్ కి మరో 200 కోట్లు రూపాయలు నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. విద్యార్థులకి ఫీజు రీయింబర్స్ రెగ్యులర్ గా చెల్లిస్తున్నామన్నారు. ప్రైవేట్ కాలేజీ లకు కూడా ఫీజు రీయింబర్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, అందులో మండల వ్యవస్థ గొప్పదన్నారు. రైతులకి మేలు చేసేలా కరణం, మునుసూబు వ్యవస్థల్ని రద్దు చేశారన్నారు. ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ను పోటీ స్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే పేదలకి అన్నం పెట్టడం గొప్ప విషయం అని ఆయన వ్యాఖ్యానించారు.ఎంపీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దర్శి లో విద్యుత్ డివిజన్ కార్యాలయానికి భూమి పూజ చెయ్యటం శుభ పరిణామమని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అబివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాగా భావించి పని చేస్తుందన్నారు. దర్శి అబివృద్ధి లో తన వంతు సహాయం చేస్తున్నాను అని ఎంపీ చెప్పారు. ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ గడిచిన 18 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక అబివృద్ధి, సంక్షేమం పథకాలను అమలు చేసిందన్నారు. దర్శి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో ఎటువంటి తగాదాలు, గొడవలు, భూ కబ్జాలు లేకుండా ప్రశాంతంగా పరిపాలన సాగుతున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి అందరూ తమవంతు బాధ్యత నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మట్లాడుతూ దర్శిలో కూటమి ప్రభుత్వ హయాంలో సబ్ స్టేషన్లు , రోడ్లు, కాలువలు, మంచి నీటి ట్యాంకులు వచ్చాయన్నారు. అభివృద్ధిని వికేంద్రీకరించి అధికార యంత్రాంగాన్ని ప్రజలకు చేరువచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు వెళు తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా చెప్పినవి చెప్పినట్టు చేస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న అభివృద్ధి పనులే దీనికి నిదర్శనం అన్నారు. గొట్టిపాటి.లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తున్నామన్నారు. వాటితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ప్రారంభించిన అభివృద్ధి పనులను ఆమె ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాపారావు, ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు, ఈ.ఈ. పాలగిరి శ్రీనివాసులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యువ నాయకుడికి పట్టం కట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన:- రాష్ట్ర ఎసి సెల్ కార్యదర్శి కటికల




కనిగిరి : ప్రజలకు చేరువ

వైసిపి అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో 2024 సంవత్సరం సాధారణ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గం నుండి యువకుడు సేవా దృక్పథం కలిగిన వ్యక్తి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను కనిగిరి నియోజకవర్గ అభ్యర్థిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా దద్దాల నారాయణ యాదవ్ ను ప్రకటించి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయిందని అన్నారు అభ్యర్థిగా ఆయనను ప్రకటించిన నాటి నుండి అతి తక్కువ కాలంలో ప్రజల మనలను పొందుతూ 90000 పైచిలుకు ఓట్లను సాధించిన ఘనత ఒక దద్దాల నారాయణ యాదవ్ కే దక్కుతుందని అన్నారు ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలో నిరంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూ వారి బాగోగులు చూస్తూ పార్టీని బలోపేతం చేస్తున్న విధానం వారి సేవ దృక్పథానికి నిదర్శనమని అన్నారు అలానే జిల్లా అధిష్టానం నుండి వచ్చిన ప్రతి సూచనను తూచా తప్పకుండా పాటిస్తూ నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఒంగోలు పార్లమెంటరీ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారి సారథ్యంలో 2029 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని నారాయణ యాదవ్ గెలుపు 2029లో నల్లేరు మీద నడకేనని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం అన్నారు ఈ సందర్భంగా వారు మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలని వారి సేవా కార్యక్రమాలకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఎప్పుడు సహాయ సహకారాలుగా ఉంటారని ఆయన తెలిపారు

# ఫుల్కల్ మండలం నుండి.నేషనల్ హాకీ పోటీలకు అక్షయ

ప్రజలకి చేరువ



జాతీయ స్థాయి హాకీ పోటీలకు పుల్కల్ మండల కోడూరు గ్రామానికి చెందిన అక్షయ ఎంపికైంది. సగ్గల్ల శ్రీనివాస్-ఇందిర దంపతుల కుమార్తె అక్షయ సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతోంది. వనపర్తిలో ఈనెల 9,10న నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయిలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 24న ఝార్ఖండ్లో జరుగనున్న నేషనల్ హాకీ పోటీల్లో పాల్గొననుందని తల్లిదండ్రులు తెలిపారు.

# నేను లిమంచి డాన్సర్ ని అని ఎక్స్ ఎమ్మెల్యే జగ్గారెడ్డిలి స్టెప్పు అదుర్స్

ప్రజలకి చేరువ



సంక్రాంతి సంబరాల్లో జగ్గారెడ్డి తనదైన శైలిలో సందడి చేశారు. సంగారెడ్డిలోని తన నివాసంలో ఆత్మీయ మిత్రులతో కలిసి గాలిపటాలు ఎగురవేశారు. అనంతరం సతీమణి నిర్మలతో కలిసి వంటి పలు పాటలకు స్టెప్పులు వేసి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. చిన్ననాటి స్నేహితులతో సరదాగా గడుపుతూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనంత కిషన్, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం కప్పు ర్యాలీకి ముఖ్య అతిథిగా.విచ్చేసిన వట్టిపల్లి మార్కెట్ చైర్మన్ కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి.

ప్రజలకి చేరువ



అల్లాదుర్గం మండల కేంద్రంలో మండల పరిపాలన అధికారి వేద ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీఎం కప్ ర్యాలీకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మీ శేషారెడ్డి గారు తహసిల్దార్ మల్లయ్య గారు సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ గారు ఎంఈఓ అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు శేషారెడ్డి గారు మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి క్రీడల గురించి అవగాహన తెలుతు మాల్తాడటం జరిగింది సర్పంచుల ఫోరం ఉప అధ్యక్షురాలు సౌమ్య సురేష్ గౌడ్,ఉపాధ్యాయులు వివిధ గ్రామాల సర్పంచులు శశిధర్ రెడ్డి, హరికృష్ణ, వీరన్న పటేల్, శంకర్ నాయక్, రమ్య భూమిరెడ్డి, ఉప సర్పంచ్ కలాలి పాండు, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, సదానందం, రోషన్, చెన్నప్ప, షరీఫ్, ఆంజనేయులు, రేవంత్, నర్సింలు, సుధాకర్, సాయిలు,రాజు నాయక్,నాయకులు కార్యకర్తలు పాలుగోన్నారు

# శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు









కనిగిరి : ప్రజలకి చేరువ

జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్త సహకారంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరానికి మొత్తం 68 మంది హాజరై ఉచిత వైద్య సేవలు పొందారు. శిబిరానికి వచ్చిన వారిని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్వయంగా పరామర్శించి, కంటి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత కంటి పరీక్షలు బీపీ, షుగర్ పరీక్షలు ఉచిత కంటి అద్దాలు కంటి చుక్కల మందులు పంపిణీ చేయడం జరిగింది. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివాని కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్‌కు ఎంపికైన వారిని 18.01.2026 ఉదయం 10.00 గంటలకు అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రత్యేక వాహనంలో ఆసుపత్రికి తరలించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో తెలుగు మహిళలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే ఇందూర్ క్యాలెండర్ ఆవిష్కరించిన జోగిపేట సీఐ

ప్రజలకి చేరువ



నమస్తే ఇందూర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం జోగిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ..నమస్తే ఇందూర్ తెలుగు దినపత్రిక యాజమాన్యం, పాత్రికేయ మిత్రులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిజమైన వార్తలను అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీ సిబ్బంది ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు : ప్రజలకి చేరువ

అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కీర్తిశేషులు షేక్ బాలేరహంతూ సాహెబ్ కుమారుడు రహిమాన్ కుమార్తె షేక్ సిమ్రాన్ - అనీష్ పెళ్లి రెసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని పెళ్లికూతురు సిమ్రాన్ పెళ్లి కుమారుడు అనీష్ లను ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి ఆశీర్వదించారు . ఈకార్యక్రమంలో పాల్గొన్న పామూరు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహరావు,కనిగిరి ఏ ఎం సీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు , పామూరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామి రెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి హాజిగౌస్, శంసుర్, పెళ్లికుమారుడి తండ్రి ఆరీఫ్ ముల్ల,గౌస్ బాషా,ఆర్ ఆర్ రఫీ,కుటగుల్లా నాయబ్ రసూల్, మోబినా మౌలాలి, కావేరి రసూల్,కోడిగుంపల నాయబ్ రసూల్,పత్తు మస్తాన్,చిన్న హాజమలాన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

3

# కనిగిరిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



కనిగిరి : ప్రజలకి చేరువ

1980/81 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు 18.1.2026 వ తేదీ ఆదివారం కనిగిరి గార్ల పేట రోడ్డులోనిశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో కలవబోతున్నారు. 45 వసంతాలు పూర్తి కానున్న తరుణంలో వివిధ వృత్తులలో, హెూదాలలో నిమిగ్మమైన పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా తమ భావనలు పంచుకోబోతున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలు, పాఠశాలలో చేసిన అల్లరి, తమ ఉపాధ్యాయులు తమపై చూపిన శ్రద్ధ శక్తులు , మరియు ప్రస్తుతం తమ కుటుంబాల పరిస్థితులను ఒకరికొకరు వ్యక్తం చేయబోతున్నారు. సకాలంలో అందరూ పాల్గొని అనుభవాలు పంచుకోవాలని మిత్ర బృందం కోరుతున్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లాలోని మున్సిపాలిటీల చైర్మన్ లకి రిజర్వేషన్లు ఖరారు

ప్రజలకి చేరువ



సంగారెడ్డి జిల్లా
1.సంగారెడ్డి- జనరల్ మహిళ
2.సదాశివపేట- జనరల్ మహిళ
3.ఇస్నాపూర్-జనరల్ మహిళ
4.నారాయణఖేడ్- (అన్ రిజర్వుడ్)
5.ఆందోల్-జోగిపేట-(అన్ రిజర్వుడ్) 6.కోహీర్- ఎస్సి జనరల్ 7.ఇంద్రేశం- ఎస్సి మహిళ 8.జిన్నారం- బీసీ జనరల్ 9.జహీరాబాద్-బీసీ జనరల్ 10.గుమ్మడిదల- బీసీ జనరల్ 11.గడ్డపోతారం- ఎస్సి మహిళ

సిద్దిపేట జిల్లా
1.చేర్యాల- ఎస్సి మహిళ 2.గజ్వేల్-బీసీ మహిళ 3.దుబ్బాక- బీసీ మహిళ 4.సిద్దిపేట-బీసీ జనరల్

మెదక్ జిల్లా
1.మెదక్- బీసీ మహిళ 2.రామయంపేట- జనరల్ మహిళ 3.నర్సాపూర్- జనరల్ మహిళ 4.తూప్రాన్- జనరల్ మహిళ

# శ్రీ మణికంఠ నవయుగ కోలాటం బృందంలు సంక్రాంతి సంబరాలు

ప్రజలకి చేరువ





శ్రీ మణికంఠ నవయుగ కోలాటం బృందంలు సంక్రాంతి సంబరాలు భాగంగా గత 30 రోజులుగా శిక్షణ తీసుకున్నటువంటి శ్రీ గోదాదేవి కోలాటం భజన బృందం రీహర్సల్ ప్రోగ్రాం చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో కోదాడ ఉత్తమ పద్మావతి నగర్ కాలనీలో పెద్దలు శ్రీమాన్ శ్రీ అశోక్ రావు బాల్ రెడ్డి మంగయ్య వారి సమక్షంలో టీం లీడర్స్ రాధిక అశోక్ రావు చంద్రకళ మోతిలాల్ సుజాత హనుమంతరావు సునీత శ్రీనివాస్ మంగా సురేష్ అలాగే మణికంఠ మాస్టర్స్ కోలాటం ఆట కళాకారుల మహిళా సభ్యులందరూ చక్కటి ఆరోగ్యకరమైన వాతావరణంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా శ్రీ మంగయ్య మాట్లాడుతూ కోలాటం అనేది ఆరోగ్యానికి చాలా మంచిది వ్యాయామం ఆరోగ్యం మహాభాగ్యం అందరూ చక్కగా ఈ కోలాట కళను నేర్చుకుని ముందు తరాలకు అందించాలని కోరారు ఈ సందర్భంగా శ్రీ అశోక్ రావు మాట్లాడుతూ ఈ చక్కటి ఎనర్జీ కేవలం కోలాటం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది కోలాటం ఆటపాట ఆనందం ఆరోగ్యం చాలా ఈ మహిళలందరూ ఈ విధంగా ఆడుతుంటే చూసి చాలా ఎంజాయ్మెంట్ గా ఉంది కాబట్టి అందరూ చక్కగా ఆటపాటతో ఆనందాలతో ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు టీం సభ్యులందరూ చక్కగా ఈ కోలాట ప్రోగ్రాంలో పాల్గొని పండుగ సంబరాలు కోదాడలో ఘనంగా జరిగాయి డిజే బాక్సుల్లో ఆర్కెస్ట్రా ఫ్యాడ్ సింగర్ శ్రీకాంత్ చంద్రకళా సునితా లో సందడే సందడి గా అంగరంగ వైభవంగా జరిగినటువంటి ఈ ప్రోగ్రాం లో చక్కటి అన్నదానం ఏర్పాటు చేసినటువంటి రాధిక మేడం టీం లీడర్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు శ్రీ మణికంఠ మాస్టర్స్ అందరూ పాల్గొనడం జరిగింది నా పేరు జీ.సరస్వతి కోలాటం కళా నృత్యం అనుబంధ విశిష్టత జానపద కళలనేవి ప్రజల జీవన విధానానికి వారి ఆచారాలకు సాంప్రదాయాలకు పుట్టుకొచ్చిన కళారూపాలు అటువంటి కళల్లోకోలాటం కళా నృత్యం ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. కోలాటం మన భారతీయ సంస్కృతిలోని ప్రతి కళారూపం ఒక విలువైన సంపద సంగీతం నృత్యం ఆటపాటలతో ఐక్యతకు శారీర వ్యాయామానికి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది కోల అంటే కర్రలు ఆట అంటే ఆడడం ఈ ఆటలో లయ తాళం అడుగు ప్రధానమవుతాయి శారీరక కదలికతో పాటు మానసిక ఉల్లాసం ధృఢత్వం పెంపొందుతుంది కొలం అట్టం కోలాటం అనే రూపం సిద్ధిస్తుంది ప్రాచీన కాలం నుంచే ఋగ్వేదం పురాణాల్లో కనిపించే నృత్యం కోలాటాలు మూలాలు నిలిచాయి తెలంగాణ ప్రాంతంలో కర్ర చప్పుళ్ళ లయతో గోపికలు కృష్ణుని లీలలను కీర్తించారని కథనాలున్నాయి పురావస్తు నిర్మాణంలో క్రీ.శకం7 శతాబ్దం నుంచి ఆధారాలు ఉన్నాయిపల్లవరాజు మొదటి నరసింహ వర్మ మహాబలిపురం దేవాలయ కట్టడాల పైన కోలాటం చిత్రాలు ఉన్నాయి12, 13 శతాబ్దం లో కట్టించిన ఓరుగల్లు రామప్ప దేవాలయాల గుడులపై కోలాట నృత్య శిల్పాలు ఉన్నాయి తెలుగు సాహిత్యంలో తెలంగాణ ఆదికవిగా కీర్తి పొందిన పాల్కురికి సోమన్న పండితారాధ్య చరిత్ర అదేవిధంగా తిక్కన రచించిన ఆంధ్ర మహాభారతం విరాటపర్వంలో కోలాట ప్రస్తావన కనిపిస్తుంది అటువంటి గొప్ప కళను నేటి కాలంలో శ్రీ మణికంఠ సైదులు మాస్టర్ సమాజంలో ఐక్యత సమానత్వశీ అందరూ వ్యాయామం తో ఆరోగ్యం ఆనందం మరుగున పడుతున్న కళను ముందు తరాలకు అందించే క్రమంలో 2005 సం,, నుంచి కోలాటం శిక్షణకు పూర్తిస్థాయిలో అంకితభావంతో కృషి చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో కలిపి 187 టీం తో 7600 మంది పైగా కళాకారులను తయారు చేశారు కొన్ని వేల మందికి శిక్షణ ఇస్తూ ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్ది ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారు ఒక ఉపాధ్యాయునిగా ఉంటూ ఎంతోమందికి కోలాటం నేర్పిస్తూ తన కలలను నెరవేర్చారు విద్యార్థిగా ఉన్నప్పుడే డప్పు మోగిస్తూ పాటలు పాడుతూ అప్పటి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చదువు వెలుగు నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్చేందుకు సమాజంలో చైతన్యం ఇచ్చారు తన నిరంతర కృషికి ఎన్నో అవార్డుల పురస్కారాలు ఉత్తమ గురువు సత్కారాలు నంది అవార్డుఅందుకున్నారు పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భద్రాచలం శ్రీశైలం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి మొదలగు ప్రముఖ దేవస్థానంలో కోలాట బృందాలతో భక్తి భావం పెంపోందింపచేస్తు గురువు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మన కాలనీ ఉత్తమ్ పద్మావతి నగర్ లో శ్రీ రామాంజనేయ కోలాటం భజన బృందం పేరుతో మహిళా మణులు కు గత 35 రోజులుగా కోలాటం శిక్షణ ఇవ్వడం గొప్ప విషయం గా భావిస్తూ కృతజ్ఞతా కళాభీవందనాలత ఫేర్వెల్ ముగింపు ప్రోగ్రాం చేసుకునేందుకు సిద్ధం అవుతు కళాభిమానులు మీరందరూ వచ్చి మా కోలాటం కళా నృత్య విద్య ప్రదర్శన చూసి ఆనందించగలరని నా మనవి మీ శ్రేయోభిలాషి రచయిత జీ.సరస్వతినా పేరు బి ఉమ గతంలో అధిక శరీర బరువు కారణంగా మోకాళ్ల నొప్పులు పునరావృతమయ్యే తలనొప్పులు మరియు ఇతర ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొన్నాను మా కాలనీ ఉత్తమ్ పద్మావతి నగర్ కోదాడలో నిర్వహించబడిన కోలాటం శిక్షణ కార్యక్రమంలో మా గౌరవనీయ గురువు శ్రీ సైదులు మార్గదర్శకత్వంలో నేను చేరాను క్రమబద్ధమైన మరియు నిరంతర కోలాటం సాధన ద్వారా ఎటువంటి వైద్య జోక్యం లేకుండానే నా శరీర బరువును సమర్థవంతంగా నియంత్రించగలిగాను మరియు ఆరోగ్య సమస్యల నుండి విముక్తి పొందాను ఈ సంప్రదాయ కళారూపం వల్ల నా శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత ఆత్మ నియంత్రణ మరియు ఆత్మవిశ్వాసం గణనీయంగా పెరిగాయి అంతేకాకుండా శిక్షణలో పాల్గొన్న వారందరిలో ఐక్యత సానుకూల దృక్పథం మరియు సామూహిక సమరసతను కూడా పెంపొందించింది మొదటి బ్యాచ్‌లో పొందిన సానుకూల ఫలితాలను గుర్తించిన నా భర్త శ్రీ రవీందర్ నన్ను రెండవ బ్యాచ్‌లో చేర్పించారు ప్రస్తుతం నేను సంపూర్ణ ఆరోగ్యంతో మానసికంగా ఉల్లాసంగా చురుకైన మరియు సమతుల్య జీవనశైలిని కొనసాగిస్తున్నాను నా సమగ్ర ఆరోగ్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మా గురువు శ్రీ సైదులుమాస్టర్ నా హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు గౌరవాన్ని తెలియజేస్తున్నాను ఆయనకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానునేను కోలాటం నేర్చుకుని ఇప్పుడు పది నెలలు అవుతోంది నాకు కోలాటం అంటే కేవలం ఒక కళ మాత్రమే కాదు క్రమశిక్షణ ఓర్పు ఐక్యత అని నేర్పిన విలువైన సమయం ప్రతి అడుగులో నాలోని భయాన్ని జయిస్తూ నమ్మకాన్ని పెంచుకున్నాను ఈ ప్రయాణం ఇంత అందంగా మారడానికి కారణం నా గురువు శ్రీ మణికంఠ సర్ ఆయన కోలాటం నేర్పడమే కాకుండా కళను మనసుతో ప్రేమించాలి జీవితంలో ఓర్పు ఎంత ముఖ్యమో ప్రతి రోజూ తన ప్రవర్తనతో చూపించారు ఇలాంటి గురువు చేతిలో ఈ కళ నేర్చుకోవడం నా అదృష్టం ఈ మూడు నెలల ప్రయాణం నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకం

# మెదక్ణఅతివేగమే ప్రమాదాలకు మూలం'. జాగ్రత్త


ప్రజలకి చేరువ




మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహించగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరేడ్కు హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ను పరిశీలించి, అధికారులు మరియు సిబ్బందికి విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, ఫిజికల్ ఫిట్నెస్ ఎంతో అవసరమని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతపై అవగహన కల్పించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజలకి చేరువ



ముంబై-హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బుదేరా గ్రామ శివారులోని పిరమిడ్ దాబా ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని కోహిర్ మండలం కవేలి గ్రామానికి చెందిన ఆంజనేయులు(42)గా పోలీసులు గుర్తించారు. రాత్రి 10 గంటల మధ్యలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్దేశ్వర ఆలయం టెంకాయల వేలంపాటలో కేవసరం చేసుకొన్నా శ్రీనివాస్.

ప్రజలకి చేరువ




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో గల సిద్దేశ్వర ఆలయం లో టెంకాయలు, నూనె ,పూజా సామాగ్రి అమ్మకానికి సంవత్సరానికి ఒక్క లక్ష అరవై ఎనిమిది వేల రూపాయలు వేలంపాట పలికింది. జహీరాబాద్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ఈ వేలంపాట సొంతం చేసుకున్నారు. శ్రీనివాస్ కు సంగారెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్ రాంగారావు,ఈవో శివ రుద్రప్ప అనుమతి పత్రం అందజేశారు .కార్యక్రమంలో శివశంకర్, ఆలయ పూజారి సంగమేశ్వర్, పెద్దలు సురేందర్ రెడ్డి ,గాల్ రెడ్డి, శ్రీనివాస్, డాన్ శీను,సుభాష్, మోహన్ రెడ్డి, అశోక్ ,శేఖర్ పటేల్, భుజంగం తదితరులు పాల్గొన్నారు.

# ఓపిక లేకపోతే చైర్మన్ పదవి నుంచి తప్పుకో: కుల సంఘాలు

- రిపోర్టర్ల పైన అహంకారపు మాటలు

ప్రజలకి చేరువ

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం శ్రీ ఉమా మహేశ్వర దేవస్థానాన్ని దర్శించుకోవడానికి భోగ మహేశ్వరం చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక ఫ్రీ బస్సు సౌకర్యం పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే కానీ దేవస్థాన కమిటీ చైర్మన్ భీరం మాధవరెడ్డి తమ నాయకులను మరియు వారికి సంబంధించిన వారి సొంత వాహనాలను కొండ పైకి పంపుతున్నాడు (కారు లో ఉన్న వాళ్లలో చిన్నపిల్లల తల్లులు, వృద్ధులు ఎవరూ లేరు). చిన్న పిల్లల తల్లులను తీసుకెళ్లినా వారు మా వాహనాన్ని కొండ పైకి ఎందుకు పంపడం లేదు అని అడిగితే నా ఇష్టం వచ్చినట్లు చేస్తా నువ్వు ఎవరు నన్ను అడగడానికి అని చైర్మన్ బదులు ఇస్తున్నారు. అక్కడే ఉన్న విలేకరులు చైర్మన్ ని పంపిస్తే అందరినీ పంపాలి లేదంటే ఎవరినీ పంపకూడదు కదా అని అడగగా మీ విలేకరులంతా పనికిరాని వాళ్లు మీరు ఏంటి నాకూ చెప్పేది అని



అహంకారం తో దుర్భాషలాడుతూ సమాధానం ఇచ్చాడు.మీ చేతనైనది చేసుకోండి ఎవరికి కంప్లైంట్ చేస్తారో చేసుకోండి అని విలేకరులను చులకన చేసి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన చైర్మన్ ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కి ముందు ఉండాలి కానీ దేవస్థానం పేరు అప్రతిష్ట పాలు చేయవద్దు ఇలాంటి వాళ్లు చైర్మన్ పదవికి అర్హులు కాదని కుల సంఘాల నాయకులు తెలిపారు. ఇలాంటి అహంకారపు చైర్మన్ పై స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాహుల్ గాంధీని సంగారెడ్డికి పిలిచి ఇన్సల్ట్ చేసిననేమో అని నేను ఫీల్ అయ్యా..

ప్రజలకి చేరువ



నాకోసం రాహుల్ గాంధీ సంగారెడ్డికి వచ్చి నన్ను గెలిపించాలని ప్రచారం చేస్తే నన్ను ఇక్కడ ఓడించారు..అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయను...నా భుజం పై చేయి వేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడుగుతే నన్ను ఇక్కడి వారు ఓడించారు...నా జీవితంలో ఇది మరిచిపోలేనిది నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు..ఇక్కడి మేధావులు.. పెద్దలది రేపు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీ చేసిన కూడా నేను ప్రచారానికి రాను రాష్ట్రంలో నేను ఎక్కడికైన వెళ్ళి ప్రచారం చేస్తా కానీ.. సంగారెడ్డిలో ప్రచారం చేయను

# సి.డి.ఆర్.మనిషిలో దాగిన మహాత్ముడు

ప్రజలకి చేరువ



సి (సమర్థత), నైపుణ్యం ఉన్న చేతులు ప్రజల కోసం పనిచేసే పరిపూర్ణత చెందిన మెరుపులు.ప్రతి పనిలో గొప్పపేరు, వారి చేసిన పనితీరే వేరు,దామన్న సమర్థతతో సబ్బండ వర్గాల జీవితాలలో విశ్వాసమనే జ్యోతి ప్రజ్వలింపచేశారు.డి (నిబద్ధత) ప్రజలే వారి నమ్మకం,రేయింబవళ్లు నిరంతర ప్రయత్నం అదే నిజమైన శ్రమకి ఆయుధం.ప్రజల సేవకే అంకితం ప్రజాపాలన ఆయన సొంతం, అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తులే ధ్రువతారగా వెలుగుతారు,ఏపని చేసినా నిబద్ధతతో నిస్వార్థంతో అవిశ్రాశీతశీగా పోరాటం చేసిన చోటే విజయం పుడుతుంది.ఆర్ విశ్వాసం నమ్మకానికి నిలయం, పట్టు విడువని విక్రమార్కుడు లా ప్రజల అభివృద్ధికై చేసే ప్రయత్నాన్నివిడిచిపెట్టని వారు, ప్రజాదరణకు నిలయము, అవుతారు.నమ్మదగిన వారు నది వలె నిత్యప్రవాహంమై ఆత్మవిశ్వాసాన్ని నడిపించే అంతర్మధనంగా అమృతాన్ని చిలికే దేవతలవుతారు.సి.డి.ఆర్. లాంటి మనుషులు తక్కువే ఉన్నా,వాళ్ళతోనే ప్రపంచం నిలబడుతుంది,పని, ప్రేమ, ప్రామాణికత, ఈ మూడే వారి మంత్రం,జీవితాలను గొప్పగా మార్చే శాశ్వత తంత్రం! సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు.

# వికే కోల్ మైన్ ను సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్ ఒ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు

ప్రజలకి చేరువ



సింగరేణి :డైరెక్టర్ (ప్లానింగ్ ఒ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ను సందర్శించారు.వారు వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు.ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి డిస్పాచ్ వివరాలను ఏరియా జిఎం ఎం. షాలేం రాజు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిఎం తో ప్రాజెక్ట్ ఆఫీసర్ వికే కోల్ మైన్ ఎంవి నరసింహారావు, మేనేజర్ రామచంద్ర మురళి ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# దశదిన ఖర్మ కార్యక్రమానికి హాజరై న,మోకుదెబ్బ రమేష్ గౌడ్

ప్రజలకి చేరువ



ఐలోని గ్రామానికి చెందిన గౌడ సంఘం, కాంగ్రెస్ పార్టీ సేవాదల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకిరేకంటి మోహన్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ ల మాతృమూర్తి రాంబాయి దశ దిన ఖర్మ కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరైన్నారు. కీ శే. రాంబాయిగౌడ్ చిత్ర పటానికి మోకు దెబ్బ రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై గౌడ్ హన్మకొండ అధ్యక్షులు మార్క రవి గౌడ్,వరంగల్ జిల్లా గోపా ఉపాధ్యక్షులు గుళ్ళపల్లి ఉమేందర్ గౌడ్, లైబ్రరీయన్ దొంతి చంద్ర మౌళి గౌడ్,పబ్బాల వెంకట్ గౌడ్, గౌడ్,చంద్ర మౌళి గౌడ్, బండి రాకేష్ గౌడ్,గడ్డం రవి గౌడ్, కొంకీస మల్లేశం గౌడ్,పోశాల శ్రీనివాస్ గౌడ్,ముత్యాల సురేందర్ గౌడ్, చీకటి వెంకటేశ్వర్లు గౌడ్, పూజరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పూరి-సేతుపతి మూవీ టైటిల్ స్లమ్ డాగ్

విజయ్ సేతుపతి -పూరి జగన్నాథ్ కాంబోలో రానున్న సినిమా టైటిల్ ఖరారయ్యింది. ఇప్పటివరకూ 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్‌ను తాజాగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'స్లమ్ డాగ్' అనే పేరు ఖరారు చేశారు. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఆసక్తికర లుక్‌లో కనిపించారు. చేతిలో కత్తి పట్టుకొని కళ్లజోడుతో పవర్‌ఫుల్‌గా ఉన్నారు. ఈ పోస్టర్‌ను పంచుకున్న టీమ్ ఆసక్తికర క్యాప్షన్‌ను షేర్ చేసింది. 'మురికివాడల నుంచి ఎవరూ తట్టుకోలేని తుపాను వస్తుంది.. అది చాలా భయంకరంగా ఉంటుంది' అనే క్యాప్షన్ ఇందులో విజయ్ పాత్ర తీరును తెలిపేలా ఉంది. ఎన్నో రోజులుగా ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ వినిపించాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ 'స్లమ్ డాగ్'ను అధికారికంగా ప్రకటించారు. గతేదాది జులై మొదటివారంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి ఐదు నెలల్లోనే కంప్లీట్ చేసేశారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. సంయుక్త కథానాయికగా నటించారు. టబు (ఊజీశిబీ), విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా ఓ వినూత్న కథాంశంతో ఈ చిత్రం ముస్తాబైంది. విజయ్ సేతుపతి ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.


# 70 ఏళ్ల వయసులో ఇంత ఎనర్జీ ఎక్కడిది ప్రసాదం

**ఓ అభిమాని చిలిపి ..కొంటె ప్రశ్నలతో లేఖ**


మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి సందర్భంగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మెగా అభిమానులను కూడా ఈ సినిమా విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా చాలా కాలం తర్వాత చిరంజీవి క్లాసిక్ స్టైల్, వింటేజ్ ఛార్మ్‌తో కనిపించడం అభిమానులకు పెద్ద పండుగగా మారింది. ఈ సినిమా విజయోత్సాహం మధ్య ఒక అభిమాని చేసిన ఎమోషనల్ ఎక్స్‌ప్రెషన్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మెగాస్టార్ సినిమాలతో తన బాల్యం, యవనాన్ని గుర్తు చేసుకుంటూ ఓ వీరాభిమాని చిరంజీవికి ఓ లేఖ రాశాడు. ఆ లేఖలో చిరంజీవి సినిమాలు తన జీవితానికి ఇచ్చిన ప్రేరణ, కుటుంబంతో కలిసి థియేటర్లలో చూసిన అనుభవాలు, అభిమానిగా ఎదిగిన ప్రయాణాన్ని భావోద్వేగంగా వివరించాడు.

ఓయ్ ప్రసాదు? ఇదుగో నిన్నే..

'నిన్నేనయ్యా ప్రసాదూ. అసలు నువ్వేం చేస్తున్నావో నీకైనా అర్థమవుతుందా? ఏడు పదుల వయసులో జనాలు ఎంఆర్ఐ స్కాన్లు, ఎక్స్ రేలు, రక్త పరీక్షలు, డయాలసిస్ అంటూ డాక్టర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న కాలంలో హుక్కు స్టెప్పు హుక్కు స్టెప్పు అంటూ డ్యాన్సులు వేసి ఎవరిని రెచ్చగొడదామని నీ ప్లాన్. అసలు నాకొకటి అర్థం కాక అడుగుతాను. చిన్నప్పుడు యముడికి మొగుడు పాటను బ్లాక్ అండ్ వైట్ టీవీలో గుడ్లప్పగించి చూస్తుంటే మా నాన్న భుజం మీద చరిచి చెప్పేవాడు ఒంట్లో స్ప్రింగులు ఉన్నోడే చిరంజీవి అని'. అప్పుడర్థమయ్యేది కాదు. చెడ్డీలకు బటన్లు ఊడిపోతే పిన్లు పెట్టుకుని స్కూలుకు పరిగెత్తే మధ్య తరగతి జీవితాల్లో బ్లాక్ టికెట్లు కొనే వైరస్ తెచ్చింది నీ గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు సినిమాలే. క్లాసులో బెంచీల మీద నీ డైలాగులు అప్పజెబుతూ టీచర్ కు దొరికిపోతే వీపు మీద కర్ర దెబ్బలు ఎందుకు నొప్పనిపించలేదో తెలుసా? బోలో బోలో బోలో రాణి క్యా చాహీయే అంటూ నువ్వు ఖాకీ కోటుని ఎగరేసి, తిరగేసి డాన్సు చేయడం గుర్తుకు వస్తే మాస్టారి బెత్తం దెబ్బ ఒక లెక్కా' 'సరే చిన్నప్పటి ముచ్చట్లు ఇప్పుడెందుకులే ప్రసాదు విషయానికి వద్దాం. ముందు ఒక మాట చెప్తా గుర్తు పెట్టుకో. నీ మనవళ్లు మనవరాళ్లతో ఆడుకుంటున్న వీడియోలు ఆడియోలు మాకు చూపెట్టకు.




వాళ్ళు నిన్ను తాత అంటే ఒప్పుకునే పరిస్థితిలో మేం లేం. ఎందుకంటే నువ్వు మాకెప్పటికీ కాళీవి, ఆటో జానీవి, రాజువి, ఇప్పుడీ ప్రసాదువి. అంతే నో డిబేట్. శశిరేఖతో ప్రేమలో పడే సీన్లలో నీలో ఆ పెళ్లి కాని కళని మొహంలోకి ఎలా తీసుకొచ్చావో ఎంత రాకెట్ సైన్స్ చదివినవాడైనా చెప్పలేడు. నా పందెం పది వేలు. అమాయకత్వం, తింగరితనం కలగలసి నీ టైమింగ్ లో ప్రేక్షకులు మునకలు వేస్తుంటే ఒక ఇంటెలిజెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇంత సిల్లీగా ఉంటాడానే లాజిక్ మాకెందుకు గుర్తుకు వస్తుంది చెప్పు. గ్రేసుకే బాసులా ఒళ్ళు వయ్యారంగా తిప్పుతూ పక్కన నయనతార ఉన్న సంగతే మర్చిపోయేలా చేస్తే ఇద్దరి మధ్యా వయసు వ్యత్యాసాన్ని ఎలా గుర్తిస్తాం. అంత చిన్న పిల్లలు ఈ పెద్దాయన ప్రసాద్ కొడుకు కూతురాని నా కొడుక్కు అనిపించలేదంటే దాన్ని స్క్రీన్ ప్రెజెన్స్ అనాలా లేక మాస్ భాషలో దొంగ సచ్చినోడు అనాలా నాకైతే అర్థం కాలేదు' అంటూ లేఖను కొనసాగించాడు.



## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీలో అనిల్ కపూర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతున్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. వయసు పెరిగిన తర్వాత కూడా పవర్‌ఫుల్ క్యారెక్టర్లతో తన మార్క్ చూపిస్తున్న అనిల్, ఇప్పుడు 'డ్రాగన్'లో కూడా అంతే బలమైన పాత్రలో కనిపించబోతున్నారనే చర్చ నడుస్తోంది. ఐఎండీబీ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాలో 'డ్రాగన్' చోటు దక్కిన విషయాన్ని పరోక్షంగా హైలైట్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై తన ఆసక్తిని అనిల్ కపూర్ వ్యక్తం చేశారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో సీనియర్ నటుల పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందన్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్'లో సంజయ్ దత్‌ను భీకరమైన విలన్‌గా చూపించి కొత్త కోణంలో ఆవిష్కరించారు. అలాగే 'సలార్'లో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలు కథకు బలమైన స్థంభాలుగా నిలిచాయి. అదే తరహాలో 'డ్రాగన్'లో అనిల్ కపూర్ పాత్ర కూడా కథను మలుపు తిప్పే స్థాయిలో ఉంటుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, ప్రశాంత్ నీల్ స్టైల్ మాస్ యాక్షన్‌తో పాటు స్టాం÷-రగ్ ఎమోషనల్ క్యారెక్టర్ల మేళవింపుగా ఉండబోతుందని టాక్.




## సైబర్ క్రైం పోలీసులకు నటి అనసూయ ఫిర్యాదు.. 42మందిపై కేసు నమోదు

సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతేదాది డిసెంబర్ 23 నుంచి తనపై ఆన్‌లైన్ వేదికగా వేధింపులు పెరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అశ్లీల వ్యాఖ్యలు, లైంగిక దూషణలు, బెదిరింపులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్రిమినల్ డిఫమేషన్, సెక్సువల్ హెరాస్‌మెంట్, ఏఐ ఫోర్జరీ వంటి నేరాలు జరిగాయని పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. అనసూయ నుంచి వివరాలు తీసుకున్న పోలీసులు మొత్తం 42 మందిపై కేసు నమోదు చేశారు. కొందరు వ్యక్తులు, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఖాతాదారులపైనా కేసు నమోదైంది.బొజ్జ సంధ్యారెడ్డి, ప్రియాచౌదరి గోగినేని, పావని, శేఖర్ బాషా, రజనితోపాటు, - కరాటే కల్యాణి, విజయలక్ష్మి, టీవీ యాంకర్ రోహిత్, ఓ ఛానల్ యాంకర్‌పై కేసు నమోదు చేశారు. దుర్గ, టీవీ యాంకర్ మనోజ్, ఇతర టీవీ ఛానళ్లు, ఆన్‌లైన్ మీడియా పేజీలను కూడా ఈ కేసులో చేర్చారు. నిందితుల పేర్లతో పాటు సోషల్ మీడియా లింకులను అనసూయ తన ఫిర్యాదుతో జత చేశారు. సోషల్ మీడియాలో తనపై క్యాంపెయిన్ తరహాలో దాడి జరిగిందని తెలిపారు. ఓ మీడియా ఇంటర్వ్యూలో తన అభిప్రాయం చెప్పిన తర్వాతే వేధింపులు మొదలయ్యాయని వెల్లడించారు.

## దెయ్యాలు - హారర్ కథలంటే భయం!

'ది రాజాసాబ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి దక్కుతున్న ప్రశంసలు తనకెంతో ఆనందాన్నిస్తోంది అంది నటి నిధి అగర్వాల్. ఈ సినిమా కోసం తామంతా మూడేళ్లు కష్టపడ్డామని.. ఆ కష్టానికి ప్రేక్షకులు మంచి ఫలితాన్ని ఇచ్చారని.. ఆరంభంలో దీనికి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ఇప్పుడు ప్రతిఒక్కరూ సినిమాని ఆస్వాదిస్తున్నారని తెలిపింది. ప్రభాస్ కథానాయకుడిగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మారుతి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇది ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తున్న నేపథ్యంలో నిధి అగర్వాల్ బుధవారం విలేకర్లతో ముచ్చటించింది.



"దర్శకుడు మారుతి నాకీ కథ వినిపించినప్పుడే ఇది కచ్చితంగా ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుందని అర్థమైంది. అన్ని తాంత్రిక విద్యలు తెలిసి.. సైకలాజికల్‌గా మైండ్ గేమ్స్ ఆడే ఓ దుష్టశక్తిని హీరో దైవికంగా ఎలా ఎదుర్కొన్నాడన్నది మారుతి కొత్తగా చూపించారు. స్క్రిప్ట్ విన్నప్పుడు నాకదే వినూత్నంగా అనిపించింది. దీనికి ముందు నేను చేసిన 'హరి హర వీరమల్లు'లో రాకుమారిగా నటించా. ఈ సినిమాలో బెస్సీ అనే నన్ పాత్ర పోషించా. ఈ పాత్రని నేను చాలా ఎంజాయ్ చేస్తూ చేశా. అయితే ఒకే సమయంలో అటు పవన్ కల్యాణ్ చిత్రానికి.. ఇటు ప్రభాస్ సినిమాకి పని చేయాల్సి రావడం వల్ల నాకు సరైన నిద్ర కూడా ఉండేది కాదు. ఆ టైమ్‌లో 'రాజాసాబ్' బృందం నాకెంతో సహకరించింది. సెట్‌లో నన్ను బాగా చూసుకునేవాళ్లు. అందుకే ప్రభాస్ కూడా ప్రీరిలీజ్ వేడుకలో 'నిధి అగర్వాల్ అంటే సెట్‌లో అందరికీ ఇష్టమ'ని చెప్పారు".

"ఓ నిర్మాతకు ఎంతో ప్యాషన్ ఉంటేనే ఇంత భారీ బడ్జెట్ సినిమాని నిర్మించడం సాధ్యమవుతుంది. దీనికోసం టి.జి. విశ్వప్రసాద్ ఎక్కడా రాజీ పడలేదు"."నాకు దెయ్యాలు, హారర్ కథలంటే భయం. అందుకే రాత్రి నిద్రపోయేటప్పుడు లైట్స్ వేసుకుని, హనుమాన్ చాలీసా లూప్‌లో వింటూ నిద్రపోతా. ప్రస్తుతం నేను తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నా. హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తున్నా. తెలుగులో బిజీగా ఉండటం వల్ల హైదరాబాద్‌లోనే ఇల్లు తీసుకున్నా. నేనెక్కడికి వెళ్లినా నాది తెలుగు సినిమా అనే చెప్పుకుంటాను".

## కలసి వచ్చిన సంక్రాంతి సెంటిమెంట్

### అనిల్ రావిపూడి, శర్వానంద్‌లకు పండగే పండగ

సంక్రాంతికి హిట్ కొట్టడం వేరు....అలాంటిది ఆ పండగకు వచ్చిన ప్రతిసారి విజయం అందుకున్నారు హీరో శర్వానంద్, డైరెక్టర్ అనిల్ రావిపూడి. పొంగల్ రిలీజ్.. అనిల్‌కు సెంటిమెంట్‌గా మారింది. వీలుంటే ప్రతి ఏడాదీ పండగకు వస్తాననంటుంటారు. సంక్రాంతికి వచ్చిన సినిమాలే కాదు అనిల్ తెరకెక్కించిన ఇతర సినిమాలన్నీ హిట్ అయిన సంగతి తెలిసిందే.సంక్రాంతికి తమ సినిమాలను రిలీజ్ చేయాలని ఎంతోమంది మేకర్స్ ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. కానీ, అది కొన్నిసార్లు వర్కౌట్ కాదు. దీంతో, కొన్ని సినిమాలు అకస్మాత్తుగా విడుదలవుతుంటాయి. సాధారణ రోజుల్లో పెద్ద హీరోల సినిమాలు రిలీజ్ అవుతున్నాయంటే.. చిన్న చిత్రాల మేకర్స్ వాటిని విడుదల చేసేందుకు సాహసించరు. పెద్ద పండగకు తప్పని సరిగా ప్రేక్షకులు ఆశీర్వదిస్తారన్న నమ్మకంతో రిలీజ్ చేస్తుంటారు. అలా ఈ ఏడాది విడుదలైన ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి సినిమా, రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో పాటు శర్వా మూవీ, నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సందడి చేస్తున్నాయి.సంక్రాంతి సందర్భంగా 'ఎక్స్‌ప్రెస్ రాజా'తో 2016లో శర్వా తొలి విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. ప్రేమించిన అమ్మాయి పెంచుకున్న కుక్క కనిపించకపోవడంతో.. దాన్ని వెతికి పట్టుకునే క్రమంలో హీరోకి ఎలాంటి సంఘటనలు ఎదురయ్యాయి? అన్న పాయింట్‌తో మేర్లపాక గాంధీ తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ ఇది. మరుసటి ఏడాది సంక్రాంతికి 'శతమానం భవతి'తో అంతకుమించిన సక్సెస్ చూశారు శర్వానంద్. కుటుంబ విలువలు గుర్తుచేసేలా సతీశ్ వేగేశ్న తెరకెక్కించిన ఫ్యామిలీ డ్రామా ఇది. ఈ ఏడాది 'నారీ నారీ నడుమ మురారి' గా నవ్వులు పంచారు. ఇద్దరమ్మాయిల మధ్య నలిగిపోయే యువకుడి కథాంశంతో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన ఈ సినిమా థియేటర్లలో నవ్వులు



పూయిస్తోంది. ఈ మూడు సినిమాలు జనవరి 14న విడుదల కావడం విశేషం.

ప్రేక్షకులను నవ్వించడమే లక్ష్యంగా సినిమాలు చేస్తూ వరుస విజయాలు అందుకుంటున్న దర్శకుడు అనిల్ రావిపూడి. వెంకటేశ్, వరుణ్‌తేజ్ కాంబినేషన్‌లో ఆయన తెరకెక్కించిన 'ఎఫ్ 2' 2019 జనవరి 12న రిలీజైంది. ఈ మూవీ రూ.100 కోట్లకుపైగా వసూలు చేసింది. 2020 జనవరి 11న విడుదలైన మహేశ్‌బాబు 'సరిలేరు నీకెవ్వరు' దాదాపు రూ.200 కోట్లు రాబట్టింది. 2025 జనవరి 14న విడుదలైన వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఏకంగా రూ.300 కోట్లు వసూలు చేసి, ఈ హీరో- దర్శకుడి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నెల 12న విడుదలైన చిరంజీవి 'మన శంకరవర ప్రసాద్‌గారు' సైతం జోరు ప్రదర్శిస్తోంది. మూడు రోజుల్లోనే రూ.152 కోట్లు కలెక్ట్ చేసింది.